

19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,19 అక్టోబర్ 2025

8 పేజీలు


### జీఎస్టీ తగ్గింపుతో

# మత్స్యకారుల అభివృద్ధి

**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ,రాష్ట్ర మంత్రి సుభాష్,విప్ నాయకర్**
**200కి పైగా నాటు పడవలు, పంటుతో వశిష్ట గోదావరిలోర్యాలీ**





**నరసాపురం,మేజర్‌న్యూస్ :** మత్స్యకారులు నిత్యం ఉపయోగించే పరికరాలపై జివిస్టి తగ్గించడం వల్ల ఆ వర్గాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం స్థానికవలందల రేవు నుండి రాజుల లంక వరకు జీఎస్టీ 2.0 అవగాహన ర్యాలీ" వశిష్టగోదావరిలో పడవలపై నిర్వహించారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో

- తరువాయి 2లో..

### జిల్లాలోని 3.4 టన్నుల

# గంజాయి ధ్వంసం

**- గుంటూరు జిల్లాలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో ధ్వంసం చేసిన ఏలూరు పోలీస్ యంత్రాంగం**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌ఆధ్వర్యంలో,జిల్లాలో వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న భారీ మొత్తంలో గంజాయిని వారంతులపై చర్యలుతక్కువ చేశారు.పర్యావరణఅనుకూల పద్ధతిలో ధ్వంసంచేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,ఈ దహన ప్రక్రియ గుంటూరు జిల్లాలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో జరిగింది.

**-ధ్వంసం వివరాలు పర్యవేక్షణ -**మొత్తం58 కేసులలో గంజాయి పరిమాణం 3403.753కిలో గ్రాములు (సుమారు 3.4 టన్నులు).కేసులసంఖ్య ఏలూరు జిల్లా పరిధిలో నమోదుఅయిన 58కేసులకు సంబంధించిన గంజాయిదహనవిధానం గంజాయిని పర్యావరణానికి హాని కలగకుండా, కాలుష్యం అతి తక్కువగా ఉండేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

- తరువాయి 2లో..

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**- స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం**

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం నడిపల్లి కొత్తూరు కాలనీ, మెయిన్ సెంటరు వద్ద శనివారం జిల్లా కలెక్టరు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరుకె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈరోజు 'క్లీన్ ఎయిర్' స్వచ్ఛ గాలి థీమ్‌తో కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలునాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొక్కలు నాటితే సరిపోదని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగానికి, నడకకు ప్రాధాన్యతను ఇవ్వాలని దీనివలన పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. వాతావరణ కాలుష్యం ప్రజలు ఆరోగ్యంపై ఏటువంటి దుష్ప్రభావం ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియజేయ వలసిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొక్కలు

- తరువాయి 2లో..

# సెస్ ద్వారా వచ్చే ఆదాయం ఏఎంసిలకే

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రుల నిమ్మల, వాసంశెట్టి**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతాంగానికి, ప్రజలకు మేలు జరిగేలా వ్యవసాయ మార్కెట్ కమిటీకి సెస్ ద్వారా వచ్చే ఆదాయంపాలకవర్గాలే నిర్ణయం తీసుకోవడంతో పాటు స్వయం ప్రతిపత్తి కలిగేలా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని,తద్వారా పాలకవర్గాలకు గౌరవం పెరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సభకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అధ్యక్షత వహించారు. సభలో రాష్ట్ర మంత్రివాసంశెట్టి సుభాష్,మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షుడు

- తరువాయి 2లో..




# భాష్యంలో ముందస్తు 'దీపావళి' సంబరాలు





పెనుగొండ, మేజర్ న్యూస్: స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో శనివారం నాడు విద్యార్థులంతా ముందుగానే తమ పాఠశాలను దీపావళి పండుగ దీపకాంతులతో నింపి, టపాసుల సందడితో ఎంతో సంబరంగా పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ ంగా విద్యార్థులంతా తమ ఉపాధ్యాయులతో కలిసి దీపలక్ష్మి (లక్ష్మీదేవి)కి ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించి పుష్పాలతో, రకరకాల ఆకులతో,రంగులతో రంగవల్లులు ముచ్చటగా వేసి అందు రకరకాల దీపాలతో అలంకరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎన్వి అప్పారావు మాట్లాడుతూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి ఆ చల్లని తల్లి దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటూ ఆ పండుగ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. దీపావళి పండుగలో అంతర్భాగమైన టపాసులను కాల్చడం అనేది ఆ రోజుల్లో వాతావరణంలో ఉండే బ్యాక్టీరియాని పోగొట్టుకోవడం కోసం అని, చెడుపై విజయాన్ని పొందమనే సంబరాలకు సంకేతమని కానీ ఈనాడు ఆ సంస్కృతి మితిమీరి మోతాదుకు మించినటువంటి కెమికల్స్ తో తయారైన టపాసులను కాల్చి, వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ ఏ శ్రీమన్నారాయణ రెడ్డి,చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశాలు మేరకు గ్రామ సర్పంచ్ స్వర్ణకుమారి ఆధ్వర్య ంలో కలిదిండి మండలం కాళ్లపాలెం గ్రామపంచాయితీ పరిది వరకుగల ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవనుందని అన్నారు.కార్యక్రమంలో కలిదిండి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని) టీడీపి మండల పెసిడెంట్ జోగి రాజు,అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా రత్నారావు టీడీపి నాయకులు జక్కుల విజయ్ కుమార్, ఆర్ అండ్ బి అధికారులు డి ఈ,ఏ ఈ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భీమడోలు ఎస్సైగా షేక్ మదీనా భాష



భీమడోలు, మేజర్ న్యూస్ : భీమడోలు ఎస్సైగా షేక్ మదీనా భాష శనివారం బాధ్యతలను స్వీకరించారు. మర్యాదపూర్వ కంగా ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజును కలిశారు. ఈయన తొలుత వీరవల్లి, మొగల్తూరు, ఏలూరు 1,2,3- పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఏలూరు -3- టౌన్ ఎస్ఐగా పని చేస్తూ బదిలీపై భీమ డోలు వచ్చారు. ఇంతవరకు వీరి స్థానంలో పనిచేసిన వై. సుధాకర్ ఏలూరు పోలీస్ స్టేషన్ -1-కి బదిలీపై వెళ్లారు.

# సెస్ ద్వారా వచ్చే ఆదాయం ఎఎంసిలకే

**మొదటిపేజి తరువాయి**

మంతెన రామరాజు,మాజీఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,ఆప్కాబ్ చైర్మన్గన్ని వీరాంజనేయులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పీతల సుజాత,కుడిపూడి సత్తిబాబు, పెచ్చెట్టి చంద్ర మౌళి,వలవల బాబ్జి, పొత్తూరి రామరాజు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు,ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్‌రాజు, ఉన్నమట్లకబర్ది తదితరులు మాట్లాడారు. ముందుగా కమిటీ పాలకవర్గ అధ్యక్షునిగా కోడి విజయభాస్కర్, ఉపాధ్యక్షునిగా రాపాకరత్నం రాజు,డైరెక్టర్లతో మంత్రి రామా నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రి అచ్చెన్నాయుడు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వచ్చే 26వ తేదీ నుంచి రభీ ధాన్యం కొనుగోలు మొదలవుతాయని,24 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్మును కూటమి ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో వ్యవసాయ మార్కెట్ కమిటీలు,పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి అన్నారు. ప్రధానంగా వ్యవసాయ శాఖ,జల వనరుల శాఖకు తాళాలు వేసి పూర్తిగా రైతులను గాలికి వదిలేసిందని నేడు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ మేలు జరిగే మంచి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలన్నిటిని అమలు చేసామన్నారు. రాష్ట్రాన్ని చిన్న భిన్నం చేసిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి రావడం, ఆయనకు తోడుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మోడీ ఈ ముగ్గురి కలయిక రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. మళ్లీ జగన్ అధికారంలోకి రావాలని అబద్ధాలు అసత్యాలతో ప్రజల ముందుకు వస్తున్నాడని అటువంటి వ్యక్తి మాటలు నమ్మకుండా జగన్తో పాటు వైసీపీ ను భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా మేలు జరిగిందంటే టిడిపిలో మాత్రమే అన్నారు. బీసీలు గురించి మాట్లాడే అర్హత జగన్కు, ఆ పార్టీ చోటా నాయకులకు లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు జరిగిన మోసం దగా గతంలో ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చరిత్రలో మొట్టమొదటిసారిగా బలహీనవర్గాలైన బీసీలకు చైర్మన్ పదవి కట్టబెట్టడం బీసీల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్నా నిబద్దత అని తెలిపారు.నాడు వైసిపి ప్రభుత్వం లో వ్యవసాయ శాఖ ను మూత వేసి రైతులను దగా మోసం చేసిందన్నారు. కనీసం ఇన్సూరెన్స్ ని కూడా కట్టడం మర్చిపోతే అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు అర్ధరాత్రి వరకు స్పీకర్ పోడియం ముందు బైటా యించి ఆందోళన చేస్తే అప్పటికప్పుడు కట్టడం జరిగింది అన్నారు. రైతుల ఇన్సూరెన్స్ ని మర్చిపోవడం అంటే రైతులను మర్చిపోవడమేనన్నారు. రైతు భరోసా కేంద్రాలను భక్షక కేంద్రాలుగా మార్చింది అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 50శాతం రాయితీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అందిస్తే గత ప్రభుత్వంలో కనీసం బరకకనీసం బరకం ముక్క కూడా ఇవ్వలేదు అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో మళ్లీ రాయితీతో యాంత్రికరణ పరికరాలు అందజేయడం జరుగుతుందన న్నారు. సభలో చైర్మన్ విజయభాస్కర్,ఇతర పాలకవర్గ సభ్యులను మంత్రులు సత్కరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున మంత్రి అచ్చెం నాయుడు, సుభాష్, పితాని సత్యనారాయణ తదితరులను మంత్రి రామానాయుడుతో కలిసి విజయభాస్కర్ సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలో సాగింది. వేలాది మంది రైతులతో పాటు టిడిపి జనసేన బిజెపి శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో నియోజకవర్గ నలుమూలల నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.

## జిల్లాలోని 3.4 టన్నుల గంజాయి ధ్వంసం

**మొదటిపేజి తరువాయి**

ద్వారా జిందాల్ సెంటర్‌లోని అధునాతన యంత్రాలలో ధ్వంసంచేశారు. అధికారుల భాగస్వామ్యంఈ కీలకమైన గంజాయి ధ్వంసం కార్యక్రమంలో కిందిఅధికారులు పాల్గొ న్నారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.సూర్య చంద్రరావు,జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర,డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ హబీబ్ భాషా ,ఏలూరు 1టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య నారాయణ,జీలుగుమిల్లి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రావు గారు,పెదవేగి ఇన్‌స్పెక్టర్ సిహెచ్.రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాపై ఏలూరు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతు న్నారని, అక్రమంగా సంపాదించిన ఆస్తులు, సరుకులను చట్టపరంగా ధ్వంసం చేయడంలో తాము నిబద్ధతతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ చర్య మాదక ద్రవ్యాల విక్రయదారులకు గట్టి హెచ్చరికగా నిలుస్తుందని తెలియ చేసినారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మొదటిపేజి తరువాయి**

నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని, సంరక్షించే బాధ్యతను కూడా తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న పనులకు సైకిల్ వినియోగం, ప్రతిరోజు నడక, యోగా,వ్యాయామం వలనకలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు యూనిట్లలో వాతా వరణం కలుషితంకాకుండా తీసుకోవలసిన చర్యలపై ఆయాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. దీపావళి రోజున వాతావరణం కలుషితం చేయని క్రాకర్స్‌ను మాత్రమే వాడాలని సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా అధికారులు కృషి చెయ్యాలని జిల్లా కలెక్టరు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ పిడి జి.సత్యనారాయణ,జిల్లా ఆర్ డబ్ల్యు యస్ ఎస్ఈ జి.త్రినాథ బాబు, జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ,తహశీల్దారు యస్.డి.భ్రమరాంబ,యంపిడివో కె.రవి కుమార్, డిఇ టి.వివేకానందరావు, గృహనిర్మాణ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో మత్స్యకారుల అభివృద్ధి

**మొదటిపేజి తరువాయి**

200 నాటు పడవలు, పంటుతోర్యాలీ నిర్వహించారు సాయంత్రం వేళలో నిర్వహించిన ఈకార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద ఎత్తుపరిసర ప్రాంత ప్రజలు తరలివచ్చారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మత్స్యకారు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ2.0 సవరణలు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు. చేపల వేటకు సంబంధిం చిన పరికరాలపై గణనీయమైన పన్ను తగ్గింపులు అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.

చేపలవేట పడవలపై 18నుండి5శాతం,ఫిషింగ్ నెట్స్ (వలలు)-12 నుండి 5శాతం,ఇంజిన్ స్పేర్ పార్ట్స్‌పై 18 నుండి 12శాతం అక్వా ఫీడ్ (చేపల ఆహారం)పై 12 నుండి 5శాతం, ఆక్వా ఎరియేషన్, వాటర్ ట్రీట్మెంట్ పరికరాలుపై 18 నుండి 5శాతంకు తగ్గించినట్లు తెలిపారు.ఈ తగ్గింపులతో మత్స్యకారుల ఉత్పత్తి ఖర్చులు తగ్గి, ఆదాయంలో పెరుగుదల చోటు చేసుకుంటుందని, మత్స్యకార సమాజఅభివృద్ధికి ఈ సవరణలు ఒక మైలురాయిగా నిలుస్తాయని అన్నారు. నరసాపురం ప్రజల చిరకాల వాంఛ అయిన వశిష్ఠ గోదావరి పై నరసాపురం-సఖినేటిపల్లి వారధి నిర్మాణం గురించి శ్రీనివాస వర్మ ని అడగగా, ఆయన వెంటనే స్పందిస్తూ, “ఈ వారధి నిర్మాణానికి అవసరమైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి పొందేలా కృషి చేస్తాను” అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార అభివృద్ధి సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల మత్స్యకార సంఘాల అధ్యక్షుడు మైల వసంతరావు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళి కృష్ణ (చిన్న), నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఆర్డిఓ దాసిరాజు, తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, ప్రజా ప్రతినిధులు, జనసేన, టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

- అర్హులైన వృత్తిదారులకు ఆటోనగర్‌లో స్థలాలు కేటాయింపులు చేయాలి
- కార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరు హేమ శంకర్




ఏలూరు,మేజర్ న్యూస్ : ది ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఆర్.ఆర్.పేట స్ఫూర్తి భవన్ నందు జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏలూరు నగరానికి ఆటోనగర్ ఏర్పాటు కాబడి దశాబ్దాల గడుస్తున్న ఏలూరు నగరంలో అన్ని అర్హతలు ఉండి ఆటోమొబైల్ వృత్తిలో జీవనోపాధి పొందుతున్న వారికి మాత్రం ఆటోనగర్లో స్థల కేటాయింపులు జరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన వ్యక్తి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి అర్హులైన వారికి పూర్తిస్థాయిలో స్థల కేటాయింపులు చేయకపోవడం వలన ఆటోనగర్ భూములను ఏపీఐఐసీ వారు రిజంప్షన్ చేశారని తద్వారా ఆటోనగర్ లో సొంత షెడ్డులు ఏర్పాటు చేసుకున్న వారికి ఆటోనగర్ అభివృద్ధి జరగక,రోడ్లు డ్రైనేజీ వంటి కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.యూనియన్ సహాయ కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటపతి మాట్లాడుతూ ఏలూరు నగరంలో ఆటోమొబైల్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 23వ తేదీ గురువారం సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి ఏలూరులో ఉన్న ఆటోమొబైల్ వృత్తిదారులందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు ఆటోనగర్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటోనగర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గతంలో పనిచేసిన వారు నిజంగా వృత్తిలో కొనసాగుతూ అన్ని అర్హతలు ఉన్నవారిని పట్టించుకోకపోవడం వలన ఈ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు.సమావేశంలో యూనియన్ ఉపాధ్య క్షులు మహబూబ్ షరీఫ్, కోశాధికారి కాటూరి శ్రీధర్, యూనియన్ కమిటీ సభ్యులు పొన్న ధర్మరాజు, గ్రంధి నాగరవి కిషోర్,పాలకొండ శ్యాంప్రసాద్,అబ్దుల్ లుక్మన్ , బొడ్డు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములదీవి - తూర్పు గ్రామంలో స్వచ్ఛమైన నీరు అందించాలని వినతి



నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ : వేములదీవి-తూర్పు గ్రామంలో స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు శనివారం సచివాలయం కార్యదర్శి అడిదల కళ్యాణ్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ గ్రామంలోని రామాంజనేయపురం, ప్రకాశ పురం ఏరియాలో కుళాయిలు ద్వారా మురుగునీరు వస్తుందని అన్నారు. ఆ నీరు తాగడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పారిశు ధ్యం సక్రమంగా లేకపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలకు అనారోగ్యం,అసౌకర్యం కలిగిస్తున్నాయని అన్నారు. పారిశుధ్యం మెరుగుపరచడానికి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి పంచాయతీ అధికారులు తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుబ్బల నాగేశ్వరరావు, గ్రామస్తులు బర్రె నాగమణి, తిరుమాని ధనలక్ష్మి, ఒడుగు నాగలక్ష్మి,బస్వాని సీతమ్మ, తిరుమాని నాగమణి, పట్టెం వరలక్ష్మి, పట్టెం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనధికార టపాసుల విక్రేతలపై చర్యలు

- తహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా



ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : దీపావళికి అనధికారికంగా టపాసులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసిల్దార్ ఎస్‌కె. లతీఫ్ పాషా హెచ్చరించారు. ముదినేపల్లి మండలంలో సింగరాయపాలెం గ్రామంలో 6, ముదినే పల్లిలో 5 బాణాసంచా విక్రయ షాపులకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ షాపులు కాకుండా మండలంలో ఎవరైనా ఎక్కడైనా టపాసులు విక్రయిస్తే చట్టరీత్యా వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. టపాసులు విక్రయించే వ్యాపారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షులుగా నాలి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా శనివారం నాలి శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు.ఏలూరులోని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య, కాట్రుబాలు రాష్ట్ర యువత ప్రెసిడెంట్ యూత్ ప్రెసిడెంట్ యాదవ సంఘం యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ యాదవ్, ఉడా చైర్మన్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులుగా పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నాలి శ్రీనివాస్ మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి అహర్నిషలకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏ సమయమైనా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు ముద్రగడ్డ చెన్నారావు, కరెంట్ అప్పారావు,జమ్మి కృష్ణ, అల్లాడి సురేష్, రాయి సుబ్బారావు, పేరుపోయిన దామోదరం, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలరాజు, దగ్గు మల్లిఆంజనేయులు,తోట పుల్లారావు, మెతుకుమిల్లి అయ్యప్ప, కురాకుల రవీంద్ర, కూరాకుల రామారావు, వీర్రాజు కృష్ణ పోలవరం యాదవ్ సంఘ గౌరవ అధ్యక్షులు రాము, పోలవరం నియోజవర్గ సెక్రటరీ రాచూరి రామకృష్ణ యాదవ సంఘం నాయకులు పెద్దలు అభిమానులు పాల్గొన్నారు. నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన నాలి శ్రీనివాస్ కు ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ ప్రజలు పాత్రికేయ మిత్రులు కూటమి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# జంగారెడ్డిగూడెంలో వైసిపి చే కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ప్రైవేటీపరం చేయకుండా, ప్రభుత్వాన్ని నిరోధిం చాలని కోరుతూ కోటి సంతకాలు, రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించామని వైసిపి మచిలీపట్నం,పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు అన్నారు. శనివారం ఆయన కార్యాలయం వద్ద పార్టీ నాయకుల సమక్షంలో కోటి సంతకాల కార్యక్రమంలో ఆయన మొదటి సంతకం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో రోజుకు రెండు వార్డుల చొప్పున ఈనెలాఖరుకు 10వేల సంతకాలు పార్టీ నాయకుల సమన్వయంతో పూర్తి చేస్తామని తెలిపారు.పేదప్రజలకు సరైన వైద్యంఅందించాలంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రభుత్వాసు పత్రులు ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, బత్తిన చిన్నా పిపిఎస్ చంద్రరావు,కుక్కల ధర్మరాజు, ముప్పిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి కోసం అవగాహన ర్యాలీ




జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: జంగారెడ్డిగూడెం పురపాలక సంఘంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛందరలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కార్యక్రమంపై పురపాలక సంఘం కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం బోసు బొమ్మ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కె.వెంకట రమణ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి అవశ్యకతను వివరించారు. సూర్య ఘర్ యోజన ప్రభుత్వ పథకం ద్వారాఇం టికి విద్యుత్‌ను వినియోగించుకొని,పర్యావరణాన్ని కాపాడుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్



నరసాపురం,మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికారా సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ శనివారం ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు.ముద్దాయిలకు కేసు తదుపరి వాయిదా తేదీలు తెలుస్తున్నదీ లేనిదీ, అనారోగ్యంగా ఉన్నవారికి వైద్య సదుపాయం కల్పిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ విధి విధానాల పై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు పరిశీలించారు.జైలు శిక్ష పొందుతున్న వారు,ఆర్థిక స్తోమత లేనివారు అప్పీల్ చేసుకొను టకు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలోఉప కారా గారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది,ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వ ర రావు, శిరీష, పి.ఎల్.వి బి.శ్యామ్ కుమార్ రాజీ పాల్గొన్నారు.

# సురక్షిత ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం : సిఐ రాజశేఖర్



**పెదవేగి ,మేజర్ న్యూస్ :** పెదవేగి సర్కిల్ పరిధిలో ప్రజలకు సురక్షితమైన మరియు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యమని సిఐ సిహెచ్ రాజశేఖర్ అన్నారు.దీపావళి పండుగ నేపథ్యంలో ప్రజలకు భద్రత పరమైన అంశాలపై పెదవేగిసర్కిల్ పరిధిలో ఉన్న అన్ని సచివాలయాలలో పని చేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులతో పెదవేగి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజ శేఖర్ శనివారం సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో పెదవేగి, దెందులూరు,పెదపాడు సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శినిలతో సమావేశమై, భద్రతాపరమైన విషయాలపై తీసుకోవలసిన చర్యలపై సూచనలు, సలహాలు,ఆదేశాలు జారీ చేశారు.దీపావళి భద్రత,అక్రమ బాణసంచా నివారణ ఇన్స్పెక్టర్ ముఖ్యంగా మహిళా సంరక్షణ కార్యదర్శినిలకు దీపావళి సందర్భంగా ఎదురయ్యే సవాళ్లను గురించి వివరిస్తూ, ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకునేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని నొక్కి చెప్పారు.

అక్రమ కార్యకలాపాల నివారణ గ్రామాల్లో ఎవరూ అక్రమ బాణసంచా తయారీ గానీ లేదా అమ్మకాలు గానీ జరపకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.ముందస్తు సమాచార సేకరణ అవాంఛనీయ సంఘటనలు లేదా ప్రమాదాలు సంభవించకుండా, అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించి, వెంటనే స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లకు తెలియజేయాలి అని,మహిళా కార్యదర్శినిల పాత్ర నిఘా అండ్ సమాచార సేకరణ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న కార్యదర్శినిలతో ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో దెందులూరు ఎస్ఐ శివాజీ ,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడుతో 'దేశం' నేతలు భేటీ



**పాలకొల్లు /నరసాపురం, మేజర్ న్యూస్:** పాలకొల్లులో శనివారం జరిగిన ఏఎంసీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైనరాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖమంత్రి వర్యులు కింజరపు అచ్చెన్నాయుడు కు రామరాజు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కొల్లు పెద్దిరాజు ఉన్నారు. నరసాపురం పట్టణ అధ్యక్షులు అండ్ ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ పై అవగాహన





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పట్టణం నందు సాయి సత్యం మోటార్స్,వెంకట్ శ్రీ టీవీఎస్, రుద్రత ఆగ్రో సర్వీసెస్ వారితో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా వారితో వాహన స్టాల్స్, స్పేర్ పార్ట్స్ ఎక్సిబిషన్ పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రవాణా,రావణేతర వాహనం మీద జీఎస్టీ తగ్గించడం జరిగింది. దీని పై ప్రతి ఒకరికి అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. గతంలో సరుకు రవాణా వాహనం బస్సులు,చిన్న కార్లు ,ద్విచక్ర వాహనాలు పై 28 శాతం జీఎస్టీ ఉండేది ఇపుడు 18 శాతం వచ్చింది. దీని వల్ల 10 శాతం వరుకు పొదుపు అవుతుంది. ట్రాక్టర్లు,వ్యవసాయ పనిముట్లపై గతంలో 12 శాతం జీఎస్టీ ఇపుడు 5 శాతం అయ్యింది. సుమారు 7 శాతం వరుకు తగ్గింపు జరిగింది. రవాణా వాహనాలపై ఇన్సూరెన్స్ 12శాతం నుండి 5శాతం జీఎస్టీ తగ్గింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్.టి.ఓ ఎస్.ఎస్ రంగ నాయకులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.డి.వీ రవి గోపాల్,వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమీషనర్ వైఎస్ రసజ్ఞ శ్రీ ,రవాణా శాఖ సిబ్బంది.వాహన దారులు,షోరూం సిబ్బంది పాల్గున్నారు.

# ద్విచక్ర వాహనదారులకు లైసెన్సు తప్పనిసరి : ఎస్ఐ క్రాంతి కుమార్



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** ద్విచక్ర వాహనాల నడిపే ప్రతి ఒక్కరికి సంబంధిత రికార్డులతో పాటు లైసెన్సు,హెల్మెంట్ తప్పనిసరిగా ఉండాలని జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. వాహనాలు అతి వేగంగా వెళ్లడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎదుట వచ్చే వాహనాలను గమనిస్తూ ప్రయాణం చేయాలని అన్నారు.

శనివారం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలను ఆపి రికార్డులు పరిశీలించి డ్రైవర్లకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విచక్రాలను నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని దాని వలన ఎంతో ప్రయోజనం ఉందని తెలిపారు. దీపావళి పండుగకు ప్రభుత్వం నిర్ణయించిన సమయం మేరకే టపాసులను కాల్చి దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించిన బిఆర్ఎంవి స్కూల్ విద్యార్థులు




**నరసాపురం, మేజర్ న్యూస్:** పీఎం శ్రీ ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా పాలకొల్లు బి ఆర్ ఎం వి హై స్కూల్ విద్యార్థులు పట్టణంలోని పోస్టాఫీస్ ను విజిట్ చేశారు. శనివారంబీఎఫ్ఎస్ఐ ట్రేడ్‌కు చెందిన లెవల్-1, లెవల్-2 విద్యార్థులు ఈ సందర్శనలో పోస్టుమాస్టర్ కె.వి.ఎన్.ఎస్.ఎస్. మూర్తి, పోస్టాఫీస్ సిబ్బంది విద్యార్థులకు పోస్టాఫీస్‌లో జరిగే వివిధ కార్యకలాపాల గురించి వివరించారు.పోస్ట్ మాస్టర్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆర్థికపరమైన, లావాదేవీలు ఇతర విషయాలపై అవగాహన పెంచుకోవడం చాలా మంచి కార్యక్రమమని ఈ ప్రాక్టికల్ అవగాహన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పోస్ట్ మాన్ కూడా విద్యార్థులతో సంభాషించి, తాము పోస్టులను ఏ విధంగా పంపిణీ చేస్తారో ప్రత్యక్షంగా చూపించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వొకేషనల్ ట్రైనర్ బీఎఫ్ఎస్ఐ ట్రేడ్ ఏ. పుష్పమణి పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో స్థలాలు పొందినవారు ఇళ్లు కట్టుకోవాల్సిందే



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు తీసుకొని ఇంటి నిర్మాణం చేయకుండా వదిలివేసిన వారు డిసెంబర్ నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని, లేదంటే పంచాయితీ తీర్మానంతో ఇంటి స్థలాలు రద్దు అవుతాయని జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవా జోజి తెలిపారు. లక్కవరం మేజర్ పంచాయతీ కార్యాలయం దగ్గర శనివారం ఏర్పాటు చేసిన సభలో ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు. కొంతమంది ఇంటి స్థలాలు తీసుకొని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారని, ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఇతరులకు అమ్మినట్లయితే వాటిని కొనుగోలు చేసుకున్నవారు నష్టపోవాల్సిందే అని తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో తక్షణమే ఇంటి నిర్మాణం చేసుకోవాలని హౌసింగ్ అధికారులు తెలిపారు. అలా నిర్మాణం చేసినప్పుడే ఆ కాలనీ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ గల్లా వెంకట రమణతో పాటు కూటమి నాయకులు,మండల అధికారులు పాల్గొన్నారు.

# పారిజాత గిరిపై కళ్యాణ శ్రీనివాస గానామృతం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. పారిజాత గిరి ప్రదక్షణ చేయటానికి తాడేపల్లి గూడెం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన శ్రీ కళ్యాణ శ్రీనివాస గానామృత బృందం శ్రీస్వామివారి,గిరిప్రదక్షణ,కంకణ ధారణ, తిరునామంతో ఏడు కొండలు కాలినడకన కొండపైకి అయ్యప్ప స్వాములు, భక్తులు శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనం, ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ విశేష కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ స్వామి వారి ప్రసాదాలు, శేష వస్త్రాలు,వేదాశిస్సులతో సన్మానించారు. భక్తులకు ఆలయం తరుపున ఉచిత అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దండు ధనరాజ్,వాసవి సాయినాథ్ గొట్టుముక్కల భాస్కరరాజు,బూరుగుపల్లి రవీంద్ర ఏలూరు ఫణి కుమార్,కానూరి శ్రీనివాసరావు, వందనపు కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి



– యలమంచిలి మండల నూతన కమిటీ ఏర్పాటు

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** బీసీ కులాల ఐక్యత కోసం ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటులో భాగంగా శనివారం పొన్నమండ ముత్యాలరావు అధ్యక్షతన మట్లపాలెం లో సమావేశం జరిగింది. బీసీ కులాల ఐక్యత కోసం నిరంతరం కృషి చేయాలని ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ పిలుపు ఇచ్చారు. యలమంచిలి మండలం మట్లపాలెం గ్రామంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ కులాలలో 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఏర్పాటు చేయాల ని,అలాగే బీసీ జాబితాలో ఉన్న కులాలను ఏ. బి. సి. డి లుగా విభజించి రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరుపున కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈరోజు తెలంగాణలో ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్ర బంద్ విజయవంతంగా పూర్తి చేసిన బీసీ సోదర సోదరీమణులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. నియోజకవర్గ అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అని గ్రామంలో నూతన కమిటీలు నియమిస్తున్నాం అని.అన్ని వర్గాలు అన్ని కులాలు అన్ని సంఘాలు కలిసి ముందుకు రావాలి అని కోరారు. ఈ సందర్భంగా యలమంచిలి మండల అద్యక్షులుగా కట్టా ఆంజనేయులుని ఏకగ్రవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కట్టా నాగేశ్వరరావు,అగ్ని కుల సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు పేసింగి ఏసుబాబు, కట్టా వేంకట నాగేశ్వరరావు, పొన్నమండ ఇమ్మానయేలు, గుబ్బల గోపీ,కొప్పుడి వర్మ, దొమ్మేటి ఈశ్వరరావు, కడలి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.,కులగణన జరిగే వరకు పోరాటం



– రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

**ఏలూరు:** రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన చేసి వెనుకబడిన వర్గాలకు చట్టసభలలో ప్రాతినిధ్యం లభించే వరకు పోరాటాలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ కుల గణన చేయాలని కోరుతూ సిపిఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షతన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ మాట్లాడుతూ జనగణనతో పాటు కుల గణన చేసి రాష్ట్రంలో రాజకీయంగా వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో అమలు తీరును ప్రస్తావించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించిన సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కులగణన శిక్షణ పొందిన, నైపుణ్యం గల ఉద్యోగుల ద్వారా శాస్త్రీయంగా చేయాలని డిమాండ్ చేశారు. కులగణనతో బలహీన వర్గాలను ప్రధాన అభివృద్ధి స్రవంతిలోకి తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ కులగణన వల్ల సంక్షేమ పథకాలు అమలు చేయడానికి, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పొందటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. బీసీ నాయకులు, కన్నబాబు ,బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.పి.అర్., విఠల్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం నాయకులు లక్కోజు గోపి,న్యాయవాది పి. పి.,శాస్త్రి ,ఎం సిపిఐ యు నాయకులు సానంపూడి నాగరాజు ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు కిషోర్ ,జనసేన పార్టీ నగర అధ్యక్షులు వీరకిపండు తదితరులు ప్రసంగించారు. సమావేశంలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్, సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మి ఇంగిరా,మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, ఏలూరు నగర అధ్యక్షురాలు కొండేటి బేబి,తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి




భీమడోలుమేజర్ న్యూస్ : మండల పరిధిలోని గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులు మెగా హౌసింగ్ డే కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని నిర్మాణాలను వేగవంతం చేయాలని, లక్ష్యాలను పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి కోరారు. భీమడోలు ,గుండుగొలను గ్రామాలలో గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఎ.ఇ. ఆధ్వర్యంలో శనివారం వివిధ దశలలో ఉన్న గృహ నిర్మాణ సంస్థ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మమేకమయ్యారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు . సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా 162 గృహ నిర్మాణాలు పూర్తి చేయటం లక్ష్యం కాగా ఇంతవరకు 141 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. జిల్లాస్థాయిలో 17వ స్థానాన్ని దక్కించుకున్నామని,దీనిని మరింత మెరుగుపరుచుకోవలసిన ఆవశ్యకత ఉందని, లబ్ధిదారులు, గృహ నిర్మాణ సంస్థ అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న భీమడోలులో ఏడు ఇళ్ళు, గుండుగొలను పది ఇళ్ళు పూర్తి కావాల్సి ఉందన్నారు.

– మండలంలో విజయవంతమైన సాస

– మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు దీనిలో భాగంగా పర్యావరణ పరిరక్షణ, స్త్రీ శక్తి ప్రజా రవాణాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు మొక్కలు నాటడం,ర్యాలీలను నిర్వహించడం, మానవహారాలుగా ఏర్పడి ప్రజలను చైతన్య పరచటం, వారితో ప్రతిజ్ఞ చేయంచడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.

## థెరిసా కళాశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక సెయింట్ థెరీసా మహిళా కళాశాల స్వర్ణాంధ్ర ౨ స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా క్లీన్ ఎయిర్ అనే అంశంపై 'సాస' కో–ఆర్డినేటర్ ఆర్. చిట్టెమ్మ, సాస స్టూడెంట్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో ఈ వారం అంతా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యాసరచన , చర్చ , చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. సాస కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సి ,కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీలా రాణి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి.ఏ. జ్యోతిర్మయి, మేజర్ డాక్టర్ సెలీన్ రోజ్, డాక్టర్ ఆర్. ఇందిరా, డాక్టర్ పి. రత్న మేరీ, డాక్టర్ డి. ఫాతిమారాణి, డాక్టర్ పి. జ్యోతి కుమారి, పి. అనూష విద్యార్థినులు పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీల రాణి " పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛమైన గాలి నీరు" అనే అంశంపై ఉపన్యసించారు ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులు అధ్యాపకులు కలిసి సాస స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

## భీమడోలు -ద్వారకా తిరుమల రోడ్డు మరమ్మతు పనులు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** రోడ్ల భవనాల శాఖకు చెందిన భీమడోలు -ద్వారకా తిరుమల రోడ్డుపై పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల కురిసిన వానలు కారణంగా గోతులు పడి పాడైన రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకొన్న గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన ను పలువురు అభినందించారు. సాధారణంగా గోతులు పడిన రోడ్డును రాళ్లు లేదా గ్రావెల్‌తో పూడ్చుతుంటారు. దీనికి భిన్నంగా గ్రామ సర్పంచ్ సదరు గోతులను పటిష్టమైన కాంక్రీట్ తో పూడ్చి రోడ్డును సరి చేయటం గమనార్హం. ఒక విధంగా ఇది శాశ్వత పరిష్కారమని చెప్పవచ్చు. ఈ క్రమంలో శనివారం చేపట్టిన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి తో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు ఎం శ్రీను ,సుభాని పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెనుమంట్ర గొంతేలమ్మ జాతర



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** భారతంలోని కుంతిదేవి తమ ఇంట ఆశ్రయం పొందిన నేపథ్యంలో ప్రతీ ఏటా అట్లతద్ది అనంతరం నందిని పూజిస్తూ జాతర జరుపుకోవడం సంప్రదాయమని జాతర నిర్వహణ ప్రతినిధి నల్లమెల్లి రాజశేఖర్ అన్నారు. శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని బ్రాహ్మణ చెరువు ఎస్సి ప్రాంతం నుండి ఈ నంది ప్రతిమతో, వివిధ వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో పెనుమంట్ర వరకు ఈ జాతర రథం సాగింది. ఈ కార్యక్రమంకు స్థానిక ఎస్సి సంఘ పెద్దలు, మహిళలు, చిన్నారులతో కలసి, యువ ప్రతినిధులు ఊగరాల పెంటయ్య, దూళ్ళ గోపి, కాలిగపూడి రామకృష్ణ, మేడిద బుజ్జి, అరుగుల పండు, కటికితల రమేష్, బద్ద శ్రీను,పి.శ్రీను, మానుకొండ అజయ్,అరుగుల సతీష్, నాయకత్వం వహించారు.

# బాలికల హక్కులపై విద్యార్థినులకు ప్రత్యేక పోటీలు



పెనుగొండ,మేజర్‌న్యూస్ :అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక ఎస్.కె.వి.ఆర్ బాలికల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్.హెచ్. హైస్కూల్ మరియు ఎస్.కె.వి.ఆర్ బాలికల పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భ ంగా బాలలహక్కులు,చట్టాలు, మరియు బాల్య వివాహాలు జరగడానికి కారణాలు, వాటిని నిరోధించడానికి తీసుకోవలసిన చర్యలు అనే అంశాలపై రచన పోటీ నిర్వహించబడింది. విద్యార్థినులు తమ ఆలోచన లను, భావాలను, సామాజిక అవగాహనను చక్కగా వ్యక్తపరిచారు. బాలికల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలను స్పష్టంగా వివరించారు.

పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేయడం ద్వారా వారి ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించారు. ఈ పోటీ విద్యార్థినుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించింది.

ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. పద్మావతి, ఐసిడిఎస్ పర్యవేక్షకులు,జి. సుజాత, ఎం. రూతు కుమారి, మహిళా పోలీస్ సిబ్బంది, జి.శ్రీదేవి, రమ్య, టీ. జోషి ప్రవీణ, మరియు అంగన్వాడి కార్యకర్తలు హాజరై, బాలికలతో చర్చలు జరిపారు. వారు బాల్య వివాహాల దుష్పరిణామాలు, బాలల హక్కుల ప్రాముఖ్యత, మరియు విద్యా అవసరాలపై చక్కటి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమం ద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యం, మరియు హక్కులపై అవగాహన పెరిగింది. బాలికలు తమ భవితవ్యాన్ని నిర్మించుకునే దిశగా ముందడుగు వేసేలా ప్రేరణ పొందారు.

# పూనూరి సుధీర్ బాబుకు డాక్టరేట్



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** మండలంలో పూలపల్లి గ్రామానికి చెందిన పూనూరి సుధీర్ బాబుకు డాక్టరేట్ లభించింది. సిఎస్ఇ, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని సిఎస్ఇ విభాగంలో పనిచేస్తున్న సుధీర్ బాబు పునురి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ (పిహెచ్‌డి), జి ఐ ఈ టి విశ్వవిద్యాలయం, అందజేసింది,గును పూర్,ఒడిశా, సెప్టెంబర్ 13, 2025 న, "హ్యూమన్ ఫేసియల్ ఎక్స్ప్రెషన్ మైనింగ్ ఇన్ అన-కంస్ట్రయిన్డ్ ఎన్విరాన్మెంట్ ఎన్విరాన్‌మెంట్" అనే పరిశోధన పనుల కోసం. గీట్ విశ్వవిద్యాలయం, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ కుమార్ కునార్, సిఎస్ఇ డిపార్ట్‌మెంట్, ఎంఐటి బెంగళూరు, మణిపాల్, సహ పర్యవే క్షకుడిగా పనిచేసిన డాక్టర్ తుషార్ కాంత్ మిశ్ర మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన జరిగిందని సుధీర్ బాబు తెలిపారు,ఎక్సమినెర్స్ ,విద్యా కమిటీ దాని సామాజిక ప్రాముఖ్యత కోసం పనిని మరియు కంప్యూటర్ దృష్టి , కృత్రిమ మేధస్సును ఉపయోగించి ముఖ కవళికల విశ్లేషణను అభివృద్ధి చేయడంలో దాని సంభావ్య ప్రభావాన్ని గుర్తించింది. జిఐయిటి విశ్వవిద్యాలయం డాక్టర్ సుధీర్ బాబు పునురికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## మద్ది ఆలయంలో పంచామృత అభిషేకం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శనివారం ఆలయ ముఖ మండపంపై పంచామృత అభిషేకం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రోజు మధ్యాహ్నం వరకు ఆలయంకు వివిధ సేవల రూపేణా రూ.1,02,230 సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్,కార్య నిర్వాహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.భక్తులకు తగిన ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు.

# బస్ పుట్ బోర్డు మీద నిల్చున్న విద్యార్థి కింద పడి తలకు తీవ్ర గాయం



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : కళాశాల నుండి మార్టేరు పాలకొల్లు రోడ్డు వైపు ఉన్న బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సు కదలడం వల్ల పుట్ బోర్డు మీద నిల్చున్న విద్యార్థి క్రింద పడడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన తెలిసింది.

స్థానికుల కథనం ప్రకారం శనివారం మధ్యాహ్నం రావులపాలెం నుండి నరసాపురం ఆర్టీసీ బస్సు మార్టేరు సెంటర్ లో పాలకొల్లు వైపు ఉన్న బస్సు స్టాప్‌లో ఆగింది. కాగా, బస్ ఆగిన కుదుపుకు పెనుగొండ కళాశాల స్టేజ్ లో బస్ ఎక్కిన ఆచంటకు చెందిన విద్యార్థి పుట్ బోర్డు నుండి జారి పడడ్డంతో తలకు తీవ్రంగా గాయం అయిందని, బస్ డ్రైవర్, కండక్టర్ స్థానికుల సాయంతో పాలకొల్లు ఆసుపత్రికి తరలించి నట్టు సెంటర్‌లోని చిన్న కార్ల డ్రైవర్స్ తెలిపారు.కాగా,ఈ సంఘటన గురించి సమాచారం లేదని స్థానిక పోలీసులు అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి.గీతాబాయ్**



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం, ఆర్థిక లబ్ది చేకూరుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జి.గీతాబాయ్ అన్నారు. శనివారం ఇరగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి పర్యావరణ శుభ్రత, రోగుల అందించే సేవలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. రోగుల పట్ల భాధ్యతయుతంగా వ్యవహారించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, తల్లిపాల విశిష్టత, ఆరోగ్య కేంద్రాలలో అందించే మెరుగైన సేవలు వాటి పనితీరుపై అవగాహన కల్పించాలని వివరించారు. ఇన్ పేసెంట్ వార్డులను పరిశీలించి బాలింతలకు అందుతున్న వైద్య సేవలు ఆరా తీశారు ఆసుపత్రి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. రోగుల పట్ల అగౌరవంగా ప్రవర్తించిన ఏవిధమైన అవినీతికి పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నవజాతి శిశువుల పరిరక్షణ వైద్య సేవలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పి హెచ్ సి నుంచి ఏవిధమైన ఫిర్యాదులు అందిన బాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ ఖాన్ సాహెబ్, యూడీసి శ్రీనివాస్, పి హెచ్ ఎన్ ఏ.రాణి,హెల్త్ సూపవైజర్ మూర్తి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారంతో బిక్ష ఏర్పాటు



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్ :** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమితి కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్ర ప్రాంగణంలో అన్నదాన భవనం నందు శనివారం 17 వ రోజు మాల ధరించిన భక్తులకు టీ. నర్సాపురం గ్రామానికి చెందిన దావులూరి వెంకటేశ్వరరావు. కస్తూరి, దంపతుల కుమారులు.కిరణ్ కుమార్.తులసి, వంశి.నాగ వెన్నెల కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదానం నిర్వహించినట్టు ఆల కమిటీ సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వివిధ రకాల మాల ధరించి దీక్ష చేపట్టిన స్వామీ లతోపాటు ఆలయానికి వచ్చిన భక్తులతో సహా అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు.

## తెల్ల కార్డు కలిగిన వారికి ఉచిత గ్యాసు తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ




**నరసాపురం,మేజర్‌న్యూస్ :** తెల్ల కార్డు కలిగి, గతంలో గ్యాస్ పొందని వారికి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితముగా వంట గ్యాస్ అందజేయబడుతుందని తాసిల్దార్ ఐ వి వి సత్యనారాయణ తెలిపారు. శనివారం స్థానిక శ్రీహరి పేటలో ఈ పథకంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో తాసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్ర రేఖకు దిగువ నుండి, ప్రభుత్వం ద్వారా గతంలో గ్యాస్ పథకం పొందని వారికి ఈ అవకాశం ఉన్నదని తాసిల్దార్ తెలిపారు. మహిళలు కట్టెల పొయ్యలతో ఇబ్బంది పడకుండా ఆర్థికంగా వెనకబడిన వారి కోసం ఈపథకం నిర్దేశించబడిందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వెం టనే మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి గ్యాస్ బండ, పొయ్యి అందజేశారు. సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మహేష్, వీఆర్వో నిప్పులేటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచడం అందరి భాధ్యత



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** పరిసరాలను శుభ్రంగా ఉంచడం అందరి భాధ్యతగా భావించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. శనివారం మండలంలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకధికారి వి.నాగ రాజారావు మాట్లాడుతూ గ్యాస్ వినియోగంలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు.పరిసరాలలో కాళీ స్థలాలలో మొక్కలు నాట్టాలని దీనివలన పర్యావరణనికె కాకుండా అందరికి ఆరోగ్యం చేకూరుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన ఇరగవరంలో స్వర్ణంధ్రా-స్వచ్చంధ్రా నినాదాలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో కూటమి నాయకులు, పంచాయతీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత, హస్తకళా రంగానికి పూర్వ వైభవం

## – తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : జిల్లా కలెక్టర్






**భీమవరంమేజర్‌న్యూస్:** అంతరించి పోతున్న హస్త కళలకు, చేనేత ఉత్పత్తుల పునర్జీవానికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు శనివారం భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశమందిరం నందు చేనేత, జౌళి శాఖ, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో చేనేత నేతదారులకు చేనేత నైపుణ్య కార్మికుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చేనేత రంగంలో వేలాది చేనేత కార్మికులు చేనేత వస్త్రాల తయారీలో జీవనోపాధి కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికులు వివిధ కళాత్మక దుస్తులను తయారు చేయడం జరుగుతుందన్నారు. చేనేత శారీరక శ్రమతో కూడుకున్న పని అని ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు కుటుంబ సభ్యులు అందరు నేతపనిలో ఉంటారన్నారు. దుస్తుల తయారీలో యాంత్రీకరణ ప్రవేశించడంతో చేనేత రంగం బలహీనమైందన్నారు. ప్రపంచ దేశాలలో చేనేత ఒకప్పుడు ప్రముఖంగా ఉండేదని, ఇప్పుడు కొద్దిగా భారతదేశంలో తప్ప మిగతా దేశాలలో కనుమరుగైందన్నారు. ప్రజలు చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా చేనేత రంగాన్ని ఆదుకోవచ్చన్నారు. జిల్లాలోని చేనేత పురుష, మహిళ మగ్గందారులను రెండు,మూడు నెలలుగా క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ బృందం పరిశీలించడం జరిగిందన్నారు.చేనేత వస్త్రాలు, హస్తకళలు మరుగున పడకుండా ఉనికిని కాపాడేందుకు క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ఇండియా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని,ఇటువంటి సంస్థలకు సహాయ సహకారాలు అందించిన అవసరం ఎంతైనా ఉందన్నారు.క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఎపి సంస్థ సెక్రటరీ ఎస్.రంజనా మాట్లాడుతూ అంతరించిపోతున్న హస్త కళలు, చేనేత పరిశ్రమను ముందుకు నడిపించడానికి పది సంవత్సరాలకు మా సంస్థ ద్వారా పనిచేస్తున్నామన్నారు.జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికుల ఉన్నారని వారి చేనేత కళ నైపుణ్యాన్ని స్వయంగా చూడడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేనేత జౌళిశాఖ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో చేనేత రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలంగా చేనేత రంగంలో తమ కళ నైపుణ్యంతో చేనేత ఉత్పత్తులు చేస్తున్న చింతపర్రు గ్రామానికి చెందిన వీర గణపతి, వాసా భ్రమరాంబ, కె.వీర నరసన్న లకు 25 వేల రూపాయల నగదు బహుమతులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందించి వారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా చింతపర్రు, బగ్గేశ్వరం, రాయకుదురు, పాలకొల్లు, రామచంద్రపురం, దగ్గులూరు, భీమవరం, ఆచంట వేమవరం గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను చేనేత కండువాతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా చేనేత, జౌళిశాఖ అధికారి ఎ.అప్పారావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, క్రాఫ్ట్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బి.సుజాత,కౌన్సిల్ సభ్యులు పి.సునీత, డి.అవంతి, ఎస్.ప్రమీల రాణి, పి.సౌభాగ్య, సిహెచ్ లీల, వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ధన్వంతరి జయంతి వేడుకలు






**– హజరైన రాజకీయ ప్రముఖులు,విశ్రాంత డి.జి.పి.పూర్ణచంద్ర రావు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ,ఉద్యోగుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏలూరు శుభలేఖ కల్యాణ మండపం నందు తొలి వైద్యుడు, నాయి బ్రాహ్మణ కులదైవం ధన్వంతరి జయంతి వేడుకలను సాహితీవేత్త డా.లంకా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ధన్వంతరి చిత్రపటానికి గోపాలపురం శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీపాద శ్రీవల్లభ కూచిపూడి నాట్య నిలయం మేదరమెట్ల శిరీష శిష్యులు ధన్వంతరి నమో మొదలగు పాటలకు చేసిన కూచిపూడి నాట్యాలు విశేషంగా అలరించాయి. సభాధ్యక్షులు డా.లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అఖండ భారత్ లోనే తొలి వైద్యుడు,తొలి దైవం కూడా ధన్వంతరియే అని వైద్య శాస్త్రానికి మూలకర్త అయిన ధన్వంతరి జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ తమ నాద స్వరంతో దైవాన్నే మేలుకొలిపే మంగళకరమైన గొప్ప కులానికి చెందినవారు నాయి బ్రాహ్మణులు అని అన్నారు. శాసన సభ్యులు బడేటి చంటి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం నుండి రావాల్సిన రాజకీయ హక్కులను అందించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సామాజిక న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. విశ్రాంత డి.జి.పి.పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ ప్రభుత్వం జనగణన పూర్తి చేసి జనాభా థమాషా ప్రకారం బి.సి.లకు చట్టసభల్లో స్థానాలు కలిపించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకట లక్ష్మి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు ఆత్మ గౌరవంతో జీవించాలని, ఆత్మన్యూనత భావాన్ని విడవాలని అన్నారు.బి.జె.పి.జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ మాట్లాడుతూ శాసన మండలిలో నాయి బ్రాహ్మణులకు చోటు కలిపించేలా తీర్మానం చేసి పార్టీ అధిష్టానికి పంపిస్తామని అన్నారు. ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డప్పల నాయుడు మాట్లాడుతూ బి.సి.లు రాజకీయంగా వెనుకబడ్డారని రాజ్యాధికారం సాధించేలా పోరాటం చేయాలని అన్నారు. పోరాటాల ద్వారానే ఏదైనా సాధించగలమని అన్నారు.ఈకార్యక్రమంలో మేయర్ నూర్జహాన్,ఎస్.ఎం.ఆర్.పెదబాబు, సి.ఐ.రమణి,విద్యా సాగర్,ఘంటా ప్రసాద్,దేవరకొండ వెంకటేశ్వర్లు, సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరావు,ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేంద్ర, కొప్పెర్ల నాగరాజు,డా.రవి వర్మ,తాడికొండ నరసింహారావు, బాల గురుస్వామి,షణ్ముఖం, పవన్,పోతునూరి సూర్య నారాయణ, రంభ శ్రీను, ఏలూరు వెంకటేశ్వరావు కింజెంగి రాజు, చందు మొదలగు వారు ప్రసంగించారు. వైద్య రంగంలో,నాయి వృత్తిలో విశిష్ట సేవలు అందిస్తున్న వంద మందికి పైగా ప్రముఖులకు సన్మానాలు చేయడం జరిగింది.

## డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచాంధ్ర



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం నందు స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో అక్టోబర్ మాసమునకు నిర్ణయించిన థీమ్ 'క్లీన్ ఎయిర్' అనే కార్యక్రమమును చేపట్టి పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాదించే సంకల్పానికి కట్టుబడి ఉంటామని ఈ రోజు తోటివారికందరికి వాహన కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట మరియు విరివిగా మొక్కలు నాటటం, సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్దతులపై అవగాహనా కల్పించే దిశగా ప్రయత్నించాలని రిజిస్ట్రార్ డా.బి. శ్రీనివాసులు, డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్, డా.ఎస్. సూర్య కుమారి తదితర యూనివర్సిటీ ఆఫీసర్స్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ ,స్టూడెంట్స్ పాల్గొని విజయవంతం చేసారు.

## వేముల దీవిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం




**నర్సాపురంరూరల్, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండలంలోని వేములదీవి కాపులకోడప హైస్కూల్ లో ఐసిడిఎస్ మొగల్తూరు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీస్ సూపెర్వైసోర్ సి హెచ్ దుర్గ భవాని మాట్లాడుతూబాలికలు సగం మంది వెనుకే వుంటే సంపూర్ణ విజయం సాధించలేం, కావున ప్రపంచ వ్యాప్తంగా ఆడపిల్లలు దైర్యంగా ముందుకు రావాలి, వారి శక్తి సామర్థ్యలతో మన దేశ ప్రగతికి సహకారం అందించాలి అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ ఒడుగు ఏసు బాబు, వైస్ సర్పంచ్‌దేవిరెడ్డి రామచంద్రరావు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి. నాగేశ్వరావు పాఠశాల ఉపాధ్యాయులు చక్రి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెస్ టోర్నమెంట్‌లో భానుశ్రీ ప్రతిభ



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** చెస్ టోర్నమెంట్లో ముదినేపల్లి మండలం గురజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రాజమహేంద్రవరపు భానుశ్రీ డివిజన్ స్థాయిలో గుడివాడలో నిర్వహించిన చెస్ టోర్నమెంట్లో ప్రతిభ కనబర్చింది. 17 సంవత్సరాల లోపు బాలికల విభాగం చెస్ టోర్నమెంటులో డివిజన్ స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంపికైంది. ఈమెను పాఠశాల హెచ్ఎం సునీత ,పిడి ఏ రత్నారావు,ఉపాధ్యాయులు అభినందించి జిల్లాస్థాయిలో విజేతగా నిలవాలని కోరారు.